ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts


సంపుటి - 02 సంచిక -343 | పేజీలు - 8 వెల - 03/- | మంగళవారం 31 మార్చి 2026

# ప్రతికుటుంబానికి సొంతిల్లు మా లక్ష్యం

**5.50 లక్షల గృహప్రవేశాలు చేయించాం -1 నుంచి రాష్ట్రంలో ఆకస్మిక తనిఖీలు**

**ప్రజాభిప్రాయం తెలుసుకుని మెరుగైన పాలన అందిస్తాం : సూళ్లూరుపేటలో చంద్రబాబు**

తిరుపతి :**మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
రాష్ట్రంలోని అర్హులందరికీ 2029 కల్లా గృహవసతి కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. రెండో విడతల్లో 5.50 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయించామని తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి మరో రెండు లక్షలు, సెప్టెంబర్ కల్లా మరో 1.60 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామన్నారు. మిగిలిన పేదలకు ఎన్నికల హామీలో భాగంగా నగరాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలం ఉచితంగా అందజేస్తామని ప్రకటించారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలం బిరుదువాడలో 2,064 టిడ్కో ఇళ్లను సోమవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. కొత్తింట్లోకి వెళ్లిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారు ముక్కర అంబిక గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. **మిగతా 2లో...**




# నక్సలిజం దాదాపు అంతమైంది



**చర్చల ద్వారా సమస్యల పరిష్కారం**

**ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు**

**సమాంతర ప్రభుత్వాలు నడిడిపిన మావోయిస్టులు**

**నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన**

**న్యూఢిల్లీ,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -:** చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు.పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. **మిగతా 2లో...**

# గిగ్‌వర్కర్ల రక్షణకు బిల్లు

**ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ**



**హైదరాబాద్,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
గిగ్ వర్కర్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. గిగ్ వర్కర్ల బిల్లును కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ లో ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపింది. బిల్లుపై చర్చ సందర్భంగా సోమవారం అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి వివేక్.. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామని అన్నారు. గిగ్ వర్కర్లతో స్వయంగా మాట్లాడి డ్రాఫ్ట్ బిల్లు రెడీ చేశామని అన్నారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల డ్రాఫ్ట్ బిల్లుపై కంపెనీలతో 5 సార్లు మీటింగులు పెట్టామని...**మిగతా 2లో...**

# ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

**త్వరగా ఒప్పందం కుదర్చుకుని దారికి రావాలి**

**మరోమారు తీవ్ర హెచ్చరిక చేసిన ట్రంప్**

**వాషింగ్టన్,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -:**ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకుని, హర్మూజ్ జలసంధిని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని తుడిచిపెట్టేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఇరాన్‌లో మా సైనిక కార్యకలాపాలను ముగించేందుకు తీవ్రమైన చర్చలు జరుపుతున్నాం. ఇప్పటివరకు గొప్ప పురోగతి లభించింది. కానీ.. ఏ కారణాలతోనైనా త్వరలో ఒప్పందం **మిగతా 2లో...**




# తిరుపతిలో పీ4 వార్షికోత్సవం...

**మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు**

**విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న పీ4 కార్యక్రమం**

**తిరుపతి శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో వార్షికోత్సవం**

**ఆకట్టుకున్న ప్రత్యేక ఆడియో, వీడియో (ఏవీ) ప్రదర్శన**

**మార్గదర్శులు, లబ్ధి పొందిన బంగారు కుటుంబాలతో ముచ్చటించిన చంద్రబాబు**



**2లో.**

# చివరి ధాన్యం గింజ వరకు కొంటాం

**8గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు**

**కోవూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం**

**ఎమ్మెల్యే ప్రశాంతితో కలిసి పరిశీలించిన మంత్రి నాదెండ్ల**

**నెల్లూరు,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం అమ్మిన ఎనిమిది గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చూస్తున్నామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలోనూ రైతులు.. డబ్బులు వేగంగా పడుతున్నాయని చెప్పడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా కల్లాలు**మిగతా 2లో...**



# బీహార్ శాసనమండలికి నితీశ్ కుమార్ రాజీనామా

**బిజెపి అధ్యక్షుడు నితిన్ నబీ కూడా రాజీనామా**



**పాట్నా,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శాసనమండలికి సోమవారం రాజీనామా చేశారు. మార్చి 16వ తేదీన ఆయన రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక అనంతరం రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా నితీష్ కుమార్ శాసనమండలికి రాజీనామా చేశారు. రాజ్యసభకు ఎన్నికైన 14 రోజుల్లో నితీష్ శాసనసభ సభ్యత్వాన్ని వదులుకున్నారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కూడా బీహార్ శాసనమండలికి రాజీనామా చేశారు**మిగతా 2లో...**

# 50 శాతం సీట్ల పెంపువెనక పెద్ద కుట్ర

**దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ**

**ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ**

**ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు ఆలోచన**

**నిత్యావసరాలు అక్రమ నిల్వ చేస్తే కఠిన చర్యలు**

**త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ**

**కెసిఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది**

**మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి**



**2లో.**




# దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి జనగణన...

**'సహజీవన జంటలకు' కూడా కుటుంబ హోదా**

**2021లో కోవిడ్ కారణంగా వాయిదా పడిన జనగణన ప్రక్రియ**

**ఈసారి జనాభా లెక్కల్లో సామాజిక పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల మార్పు**

**2లో.**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# నక్సలిజం దాదాపు అంతమైంది

**మొదటిపేజీ తరువాయి**

మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం‘ అని అన్నారు.
నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. ‘నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు. నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. ‘రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి. నక్సల్స్.. చిన్న పిల్లలకు తుపాకులు, ఆయుధ సామాగ్రి ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల యువత జీవితాలను నక్సల్స్ నాశనం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. విద్య, వైద్య, మౌలిక వసతులను కూడా నక్సల్స్ ధ్వంసం చేస్తున్నారు. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం.. రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని నక్సల్స్ గ్రహించాలి. స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు తగలబెట్టేవారి వల్ల అభివృద్ధి ఎలా సాధ్యం? ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నుంచే నక్సలిజం అభివృద్ధి చెందింది. ఇందిరా గాంధీ వల్లే మావోయిస్టు పార్టీ అన్ని ప్రాంతాలకు విస్తరించిందని అమిషా ధ్వజమెత్తారు.

# గిగ్‌వర్కర్ల రక్షణకు బిల్లు

**మొదటిపేజీ తరువాయి**

చట్టం తీసుకొస్తే కంపెనీలకు ఎలాంటి నష్టం ఉండదని వివరించామన్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం అండగా స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్లను పట్టించుకోకపోతే అగ్రిగేటర్లకు పెనాల్టీ వేస్తామన్నారు వివేక్. మొదటిసారి తప్పు చేస్తే రూ. 50 వేలు, రెండోసారి రూ. లక్ష, మూడోసారి తప్పు చేస్తే రూ. లక్షా 50 వేలు పెనాల్టీ విధిస్తామని స్పష్టం చేశారు మంత్రి వివేక్. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫిర్యాదుల కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. గిగ్ కార్మికుల రిజిస్ట్రేషన్, పర్యవేక్షణకు ’సామాజిక భద్రత , సంక్షేమ బోర్డు’ను ఏర్పాటు చేస్తారు. ఇందులో మహిళలు, దివ్యాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది. ప్లాట్‌ఫాం ఆధారిత కార్మికులందరికీ ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూఐడీ) కేటాయిస్తారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా వారికి అందుతాయి. అగ్రిగేటర్లు (సంస్థలు) జరిపే లావాదేవీల నుంచి 1శాతం నుంచి 2 వరకు నిధులను సేకరించి, వాటిని సంక్షేమ నిధికి జమ చేస్తారు. ఈ నిధిని కార్మికుల బీమా, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ , పెన్షన్, ప్రసూతి ప్రయోజనాలకు ఉపయోగిస్తారు. యాజమాన్యాలకు, కార్మికులకు మధ్య వచ్చే తగాదాలను పరిష్కరించేందుకు బలోపేతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు. ఇబ్బందుల నివారణకు ఎ÷-లాట్‌ఫాం స్థాయి కమిటీలు పనిచేస్తాయి. కార్మికులను పనిలో నుంచి తొలగించినా లేదా పేమెంట్లు ఆపేసినా.. తక్షణమే ఫిర్యాదు చేసేందుకు ’ఎ÷-లాట్‌ఫాం స్థాయి కమిటీలు’ జిల్లా స్థాయి అధికారులతో కూడిన యంత్రాంగం ఉంటుంది. ఇంతకాలం యాప్ కంపెనీలు ఏ ప్రాతిపదికన ఆర్డర్లు ఇస్తున్నాయి, పేమెంట్లు ఎలా లెక్కిస్తున్నాయి అనే దానిపై స్పష్టత ఉండేది కాదు. ఇకపై యాప్ కంపెనీలు ఇష్టమొచ్చినట్లు రేట్లు తగ్గించడం, కార్మికులను ఇబ్బంది పెట్టడం కుదరదు. కార్మికులకు ఇచ్చే పేమెంట్లలో పారదర్శకత ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలకు జరిమానాలు విధిస్తారు.

# ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

**మొదటిపేజీ తరువాయి**

కుదరకపోతే, హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని, అన్ని డీశాలినేషన్ ఎ÷-లాంట్లను పేల్చివేసి.. సర్వనాశనం చేస్తాం. 47 ఏళ్ల భయంకర పాలనలో ఇరాన్ చేతిలో హతమైన ఎంతోమంది అమెరికన్ సైనికులు, ఇతరుల పేరిట ప్రతీకారంగా ఈ దాడులు చేపడతాం‘ అని హెచ్చరించారు.

# బీహార్ శాసనమండలికి నితీశ్ కుమార్ రాజీనామా

**మొదటిపేజీ తరువాయి**

ఆయన కూడా మార్చి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు.
ఈ నేపథ్యంలో ఆయన కూడా శాసనమండలికి రాజీనామా చేశారు. కాగా, 2005లో ఎన్‌డిఎ కూటమి తరపున నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఇక బిజెపికి మద్దతుగా, ఆ తర్వాత ఆ పార్టీని వ్యతిరేకిస్తూ మహాగట్బంధన్ వైపు మద్దుతుగా నిలిచి తన సిఎం పదవిని కాపాడుకున్నారు. 2013, 2017, 2022, 2024లో పార్టీలు మారుతూ సిఎంగా కొనసాగారు. 2025లో అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రికార్డు స్థాయిలో విజయం సాధించి పదవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు.

# తిరుపతిలో పీ4 వార్షికోత్సవం...

పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పీ4 (పేదరికంపై గెలుపు) కార్యక్రమం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలో సోమవారం వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంక్షేమ పథకాలకు భిన్నంగా, మానవతా దృక్పథంతో పేద కుటుంబాలను ఆదుకునే ఈ వినూత్న కార్యక్రమం ద్వారా సాధించిన ప్రగతిని ఈ వేడుకల్లో వివరించారు. ఈ కార్యక్రమంపై రూపొందించిన ప్రత్యేక ఆడియో, వీడియో (ఏవీ) ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. పీ4 కార్యక్రమం ద్వారా గత ఏడాది కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 10.39 లక్షల పేద కుటుంబాలను ‘మార్గదర్శులు‘ దత్తత తీసుకున్నట్లు ఏవీలో వెల్లడించారు. వీరిలో ఇప్పటికే 2.1 లక్షల కుటుంబాల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురాగలిగామని తెలిపారు. సమాజంలోని ధనిక వర్గాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ‘మార్గదర్శులు‘గా వ్యవహరిస్తూ పేద కుటుంబాలను ‘బంగారు కుటుంబాలు‘గా దత్తత తీసుకుంటున్నారు. వారికి జీవనోపాధి మార్గాలు చూపడం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ, పిల్లల చదువుకు చేయూత, గృహ నిర్మాణం వంటి అనేక రూపాల్లో సహాయం అందించి వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మార్గదర్శులు, లబ్ధి పొందిన బంగారు కుటుంబాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించారు. వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, నేడు లబ్ధి పొందుతున్న బంగారు కుటుంబాలు భవిష్యత్తులో ఇతరులకు సహాయం చేసే మార్గదర్శకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కేవలం ప్రభుత్వ పథకాలతోనే కాకుండా, పౌర సమాజ భాగస్వామ్యంతో పేదలను పైకి తీసుకురావాలనే ఆలోచన అద్భుతమని పలువురు మార్గదర్శకులు ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో సరికొత్త సామాజిక మార్పుకు నాంది పలుకుతోందని అభిప్రాయపడ్డారు.

# సుకన్య సమృద్ధి యోజన, పీపీఎఫ్ వడ్డీ రేట్లు యథాతథం

**మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**




చిన్న పొదుపు పథకాలపై వడ్డీరేట్లను యథాతథంగా ఉంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి పథకాల వడ్డీ రేట్లలో వరుసగా ఎనిమిదోసారి ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి వర్తించిన వడ్డీ రేట్లు ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు కొనసాగుతాయని ఆర్థిక శాఖ తెలిపింది. సుకన్య సమృద్ధి యోజన (ఎస్‌ఎస్‌వై) పథకం కింద చేసే డిపాజిట్లకు 8.2 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. మూడేళ్ల కాలపరిమితి డిపాజిట్లకు 7.1 శాతం వడ్డీ రేటు కొనసాగుతుంది. పీపీఎఫ్‌కు 7.1 శాతం వడ్డీ రేటు వర్తిస్తుంది. పోస్టాఫీస్ పొదుపు డిపాజిట్లపై కూడా వడ్డీ రేట్లలో మార్పులేదు.
పోస్టాఫీస్ డిపాజిట్లపై 4 శాతం వడ్డీ రేటు కొనసాగుతుంది. కిసాన్ వికాస్ పత్ర పథకానికి 7.5 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకానికి 7.7 శాతం, పోస్టల్‌లో నెలవారీ ఆదాయ పథకంపై (ఎంఐఎస్) 7.4 శాతం వడ్డీ రేటు కొనసాగుతుందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం చివరిసారి 2023-24 నాలుగో

# దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి జనగణన...

**మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**

భారతదేశ జనాభా లెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. 2021లో కోవిడ్ కారణంగా వాయిదా పడిన 16వ జనగణన ప్రక్రియ ఈ ఏడాది ఏప్రిల్ 1న ప్రారంభం కానుంది. ఈసారి జనాభా లెక్కల్లో మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా నిబంధనలను సవరించారు. ఇందులో భాగంగా, చాలా కాలంగా కలిసి ఉంటున్న సహజీవన జంటలను ఇకపై ‘కుటుంబం‘గా గుర్తించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ ఈరోజు వివరాలను వెల్లడించారు.

**రెండు దశల్లో జనగణన:**

తొలి దశ (ఏప్రిల్ 1 నుంచి): ఈ దశలో ‘గృహ గణన‘ (చేపడతారు. అధికారులు మొబైల్ యాప్ ద్వారా ఇంటింటికీ వెళ్లి గృహాల వివరాలను సేకరిస్తారు.
రెండో దశ (వచ్చే ఏడాది ఫిబ్రవరి): ఈ దశలో అసలైన జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది.
జనగణన కోసం కేంద్రం ప్రత్యేకంగా 33 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని సిద్ధం చేసింది. ఇందులో కుటుంబ యజమాని వివరాలు, కులం, కమ్యూనిటీతో పాటు ఇంట్లోని వసతులపై ఆరా తీయనున్నారు. ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్ నుంచి కారు వరకు), టీవీ, రేడియో వంటి గృహోపకరణాలపై ప్రశ్నలు ఉంటాయి. తాగునీటి వనరులు, మరుగుదొడ్ల వినియోగం, వంటగది సౌకర్యాలు, వినియోగించే ఇంధనం మరియు తృణధాన్యాల వాడకం వంటి వివరాలను సేకరిస్తారు. ఈసారి జనగణనలో మరో విశేషం ఏమిటంటే, పౌరులు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని కేంద్రం కల్పించింది. దేశంలో సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన జరుగుతుంది. చివరిసారిగా 2011లో జనాభా లెక్కలు సేకరించగా, దాదాపు 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జరుగుతున్న ఈ ప్రక్రియపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఈ గణాంకాలు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, నిధుల కేటాయింపులకు అత్యంత కీలకం కానున్నాయి.

# ప్రతికుటుంబానికి సొంతిల్లు మా లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొని పూజలు నిర్వహించారు. మరో లబ్ధిదారు షేక్ నూరి కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయం ప్రకారం గృహప్రవేశంలో పాల్గొన్నారు. నూరి కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ రెండు కుటుంబాలకు చెందిన సభ్యులకు నూతన వస్త్రాలను బహూకరించి, టిడ్కో స్వాధీన పత్రాలను అందించారు. ముఖ్యమంత్రి స్వయంగా తమ గృహప్రవేశాలకు రావడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ‘ప్రజావేదిక’ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత 30 ప్రాంతాల్లో 2,50,983 టిడ్కో గృహాలను పేదలకు పంపిణీ చేశామని తెలిపారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు. ప్రజాభిప్రాయం తెలుసుకుని మెరుగైన పాలన అందిస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. గత పాలకులు మూడు ముక్కలాటతో రాజధానిని ముక్కలు చేశారని, అందుకే అమరావతికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు.





### భవిష్యత్తులో పైపు ద్వారా గ్యాస్ సరఫరా

దీపం 2.0 కింద మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నామని, భవిష్యత్తులో పైపు ద్వారా గ్యాస్ సరఫరా చేస్తామని చంద్రబాబు తెలిపారు. పైప్‌లైన్ ద్వారా ఎలా తాగునీరు వస్తుందో, అలాగే గ్యాస్‌నూ పైప్‌ల ద్వారా అందుబాటులోకి తెస్తామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు ఇవ్వాల్సి ఉన్నా, గత పాలకులు నిర్వీర్యం చేశారని విమర్శించారు. కేంద్రాన్ని ఒప్పించి 2028 వరకూ ఈ పథకాన్ని కొనసాగించేలా చేసి ప్రతి ఇంటికీ నీరందిస్తామన్నారు. ఇంటిపై సోలార్ పలకలను ఏర్పాటు చేసుకొని సొంతంగా విద్యుత్ తయారు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులోనూ వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ ఉచిత విద్యుత్తు కొనసాగిస్తామన్నారు. 63 లక్షల మంది పేదలకు సామాజిక పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. వచ్చే ఏడాది మహిళా దినోత్సవం నాటికి రాష్ట్రంలో ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను చేయాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల కల్లా మహిళా రిజర్వేషన్ వస్తుందని, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు.

### తీరప్రాంతంలో గస్తీ పెంచండి

రాష్ట్రంలోని మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పొరుగు రాష్ట్రాల మత్స్యకారులు అక్రమంగా మన రాష్ట్రంలోకి చేపల వేటకు రాకుండా తిరుపతి, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు సంయుక్త చర్యలతో కట్టడి చేయాలని ఆదేశించారు. ఇందుకోసం రెండు గస్తీ బోట్లను మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. మన తీరప్రాంత మత్స్య సంపద మన ప్రాంత మత్స్యకారులకే దక్కాలని, తమిళనాడు, పుదుచ్చేరి నుంచి వచ్చే వాళ్లను వేట చేసుకోనీయబోమన్నారు. పొరుగు రాష్ట్ర మత్స్యకారులు మన పరిధిలోకి రాకుండా తీర ప్రాంతంలో నిఘా పెడతామని తెలిపారు.
స్థానిక మత్స్యకారులకు అన్యాయం జరగకుండా ముఖ్యమంత్రిగా తనది బాధ్యతన్నారు. తీర ప్రాంత నిఘాను గత వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. నిఘా కోసం గతంలో తాము 12 బోట్లను ఏర్పాటు చేశామన్నారు. వైసిపి ప్రభుత్వం వీటిని పక్కన పెట్టేసి నిర్వీర్యం చేసిందని విమర్శించారు. నిఘా కోసం తక్షణమే రెండు బోట్లను కొనుగోలు చేస్తామన్నారు. ఒక్కొక్క బోటు విలువ 1.50 కోట్ల వరకూ ఉందని తెలిపారు. అవసరమైతే మరిన్ని నిఘా బోట్లను కొనుగోలు చేస్తామన్నారు. మత్స్యకారుల సేవా పథకం ద్వారా మత్స్యకార జీవన భృతిని రూ.20 వేలకు పెంచామని తెలిపారు. మత్స్యకారుల పొట్టగొడుతూ గత ప్రభుత్వం తెచ్చిన 217 ఒజను రద్దు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, ఎంఎల్ఎ నెలవల విజయశ్రీ, కలెక్టర్ వెంకటేశ్వర్, టిడ్కో ఎమ్‌డి అజరుజైన్ పాల్గొన్నారు.

# చివరి ధాన్యం గింజ వరకు కొంటాం

**మొదటిపేజీ తరువాయి**

ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. నెల్లూరు జిల్లా సాగు చాలా ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 40 నుంచి 60 రోజులు ఆలస్యంగా దిగుబడి వచ్చే ప్రాంతమిది అని చెప్పుకొచ్చారు. సోమవారం ఉదయం కోవూరు మండలం ఇనమడుగులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతుల నుంచి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లా నుంచి ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదని,



రైతులను నిలువునా ముంచేశారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో అప్పటి నేతలు గోల్‌మాల్ చేసి రూ.82 కోట్ల మేర అవినీతి చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు వ్యవస్థలను క్రమబద్ధీకరిస్తున్నామని చెప్పారు. గత ఏడాది 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, ఈ ఏడాది 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 60 వేల మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. రైతులందరూ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. రైతులకు తేమ సమస్య ఉందని, 22 శాతం తేమ ఉన్నా ధాన్యం తీసుకునేలా ఆదేశాలు ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆధునిక డ్రోన్లు ఇచ్చిన తరహాలో డ్రయర్లు కూడా రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లులన్నీ వెంటనే బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని, అలా చేయని పక్షంలో వాటిని బ్లాక్ లిస్ట్‌లో పెడతామని మంత్రి హెచ్చరించారు. మిల్లర్ల అవకతవకలు, నిర్లక్ష్యం సహించేది లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.


# 50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర

**హైదరాబాద్,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**

ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు.. పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు. పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. యోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు.ం

## ఏప్రిల్ 2, 3వ తేదీలలో కంబాలపల్లె మస్తాన్ వలి ఉరుసు

### :-ముజావర్లు ఎస్.కరీముల్లా, ఎస్.మస్తాన్ వలి.




**మార్చి 30 (రిపబ్లిక్ న్యూస్): పాములపాడు:-** పాములపాడు మండలంలోని, కంబాలపల్లె గ్రామంలో ఏప్రిల్ 2, 3వ తేదీలలో 68వ మస్తాన్ వలి దర్గా ఉరుసు మహోత్సవము నిర్వహిస్తున్నట్లు ముజావర్లు ఎస్.కరీముల్లా, ఎస్.మస్తాన్ వలి, కమిటీ పెద్దలు కర్నూలు ఎస్.మహబూబ్ సాహెబ్, ఎర్రగూడూరు మంజుల వెంకటస్వామి కుమారులు, నందికొట్కూరు కే.కే.లింగన్న, ఆత్మకూరు టీ.మౌలాలి, గడివేముల ఎస్.ఖాజా హుస్సేన్, నాగలూటి ఎస్.షరీఫ్, రహిమాన్, పాములపాడు గాజుల నన్నేసా, తదితరు కమిటీ సభ్యులు మీడియా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ముజావర్లు ఎస్.కరిముల్లా, ఎస్.మస్తాన్ వలి లు మాట్లాడుతూ ఏప్రిల్-2వ తేదీ గురువారం రాత్రి గంధం కార్యక్రమం ఉంటుందని, ఏప్రిల్ 3వ తేదీ శుక్రవారం ఉరుసు మహోత్సవము ఉంటుందని, రాత్రి 7 గంటలకు అన్నదాన కార్యక్రమం, ఇదే రోజు రాత్రి 10 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఏప్రిల్- 4వ తేదీ శనివారం ఉదయం- 7 గంటలకు జియారత్ నందు భక్త గ్రేసరులకు, సోదర, సోదరీమణులకు, గ్రామ పెద్దలకు కమిటీ కార్యవర్గ సభ్యులు తీర్థ ప్రసాదములు పంచడం జరుగుతుందన్నారు. కనుక హిందూ, మహమ్మదీయ, క్రైస్తవ మతస్తులందరూ కుల, మతాలకతీతంగా పాల్గొని ఈ ఉరుసు మహోత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా అందరిని కోరుచున్నాము.

## పూల చంద్రమౌళి కి పి4 ధ్రువీకరణ పత్రం పంపిణీ



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 30 రిపబ్లిక్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెద్ద కొండా మరి మాజీ సర్పంచ్ పూల చంద్రమౌళికి పి ఫోర్ ధ్రువీకరణ పత్రం అందించి సత్కరించారు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపును స్వాగతిస్తూ కోటూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి దిశగా పనులను ఆయన చేపట్టారు ఇందుకుగాను నియోజకవర్గ కేంద్రమైన పుంగనూరులో ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో పూల చంద్రమౌళికి పి4 ధ్రువీకరణ పత్రం ఎంపీడీవో లీలా మాధవి అధికారులు నాయకులు అందించారు దీంతో పలువురు ఆయనను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేస్తానని ఈ సందర్భంగా పూల చంద్రమౌళి అన్నారు.

## ఓర్వకల్లు మండలంలోని వివిధ గ్రామాలకు రెగ్యులర్ వి ఆర్ ఓ లను నియమించాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్



**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చ్ 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

సోమవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓర్వకల్లు మండల సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీసు స్పందనలో డిఆర్ఓ మేడం వెంకటనారాయణమ్మ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కే. జగన్నాథం మరియు సిపిఐ కర్నూలు నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలోని ఉప్పలపాడు, ఉయ్యాలవాడ, కనమడకల, పాలకొల్లు, శకునాల మొదలైన గ్రామాలకి వి.ఆర్.ఒ.లు లేక ప్రజలు రైతులు, విద్యార్థులు, ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వి.ఆర్.ఒ.తో ఏదైనా సంతకం చేయించుకోవాలన్న వీఆర్వో లేడు, కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు చేయించుకోవాలన్నా కూడా వి.ఆర్.ఒ.లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒక్కొక్క వి.ఆర్.ఒ ను ఇంచార్జీలుగా నియమించారు. వారు సరైన టైంలో అందుబాటులో ఉండటం లేదు.ఓర్వకల్లు మండలం అంటే ఇండస్ట్రియల్ హబ్ పేరుంది. అయితే ఈ మండలానికి వీఆర్వోలు లేక రీసర్వేలో భూమి తక్కువ వచ్చినా కూడా ఎవరిని కలవాలో అర్థం కాక తెలియక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. సచివాలయానికి పోతే విఆర్ఓ అంటున్నారు. మండల తహసీల్దార్ కి దగ్గరికి పోతే వీఆర్వో దగ్గరికి పోమ్మంటారు. ఎటు వెళ్లాలో అర్థం కాక ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గారైన దయవుంచి రెగ్యులర్ వీఆర్వోలను కేటాయిస్తారని భారత కమ్యూనిస్టు పార్టీగా విన్నవించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీనివాస్ స్వామి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న ఉప్పలపాడు గ్రామం సిపిఐ లీడర్ రాజు, కనమడకల గ్రామం రైతు వెంకటస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది

## నేడు ఎరువులు, విత్తనాల బహిరంగ వేలం

### ఏఓ జీరా గణేష్

**మంత్రాలయం, మార్చి, 30,(రిపబ్లిక్ న్యూస్ ):** మంత్రాలయం మండలంలోని మాలపల్లి, మాధవరం గ్రామాల్లో గతంలో స్వాధీనం చేసుకున్న 1.65 క్వింటాళ్ల పత్తి విత్తనాలు, 5.175 మెట్రిక్ టన్నుల ఎరువులకు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మంత్రాలయం మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ తెలిపారు. మాధవరంలో ఉదయం 11 గంటలకు, మాలపల్లిలో మధ్యాహ్నం ఒంటిగంటకు వేలం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఆధార్ కార్డుతో పాటు రూ. 2,000 ధరావత్తు చెల్లించి పాల్గొనాలని తెలిపారు.

# నంద్యాల నియోజకవర్గంలో ఘనంగా గృహ ప్రవేశోత్సవాలు

### లబ్ధిదారులకు ఇళ్లను అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్






**నంద్యాల, బ్యూరో మార్చి 30 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల నియోజకవర్గ పరిధిలోని రైతు నగర్‌లోని శిల్పా నగర్‌లో నిర్మించిన గృహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లబ్ధిదారులకు ఘనంగా పంపిణీ చేశారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 2,50,893 ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నంద్యాలలో నిర్వహించిన ఈ గృహ ప్రవేశోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇళ్లలో నివాసం ప్రారంభించిన కుటుంబాలతో ముచ్చటించి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదవారికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. సొంతింటి కల నిజమైన ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి ఫరూక్ గారికి, ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, స్థానిక నాయకులు కోమలి హోటల్ మధు, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, లబ్ధిదారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నెమళ్లకుంట గూడెంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### కలెక్టర్ దత్తత గ్రామంలో పలు కార్యక్రమాల ప్రారంభం -ఆర్.ఓ ప్లాంట్, సీసీ రోడ్లు, గృహాల ప్రారంభోత్సవం

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా -సంత జూటూరులో సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి






**బండి ఆత్మకూరు, మార్చి 30, (రిపబ్లిక్ న్యూస్):-** బండిఆత్మకూరు మండలంలోని పి4 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి ఘనియ దత్తత తీసుకున్న నెమళ్లకుంట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన సంత జూటూరు గ్రామంలో రూ 93 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంబించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెలగల రామచంద్రుడు, టిడిపి మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణా రెడ్డి, పలచాని మహేష్ రెడ్డిల ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. తర్వాత ఎమ్మెల్యే జీసీ పాలెం గ్రామానికి వెళ్లి జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ కంచర్ల శోభారాణి, ఉప సర్పంచ్ కంచర్ల చిన్న లింగారెడ్డిలు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే, కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బుడ్డా, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. నెమళ్లకుంట గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గూడెంలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అదేవిధంగా ఐటిడిఎ సంస్థ నిర్మించిన కమ్యూనిటీ భవనం, గృహ నిర్మాణ పథకం కింద నిర్మించిన గృహాలను ప్రారంభించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జి.సి. పాలెం గ్రామం నుండి నెమళ్లకుంట గ్రామంలోని ఎంపీపీ పాఠశాల వరకు నిర్మించిన సీసీ రోడ్డును కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పి4 మార్గదర్శి బంగారు కుటుంబం కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకోవడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.50 లక్షల గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని తెలిపారు. నంద్యాల జిల్లాలో మొత్తం 1,987 గృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. గత ఏడాది కాలంలో ఈ నియోజకవర్గంలో సుమారు 29 కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. నెమళ్లకుంట గ్రామంలో ప్రజల అభ్యర్థన మేరకు ఆర్.ఓ ప్లాంట్, గ్యాస్ సిలిండర్లు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వంటి సౌకర్యాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో అంగన్‌వాడీ కేంద్రం కూడా పూర్తి కానుందని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఆరోగ్య సేవల పరంగా మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మొబైల్ హాస్పిటల్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ సేవల ద్వారా ప్రతిరోజూ సుమారు 100 కుటుంబాలకు వైద్య సేవలు అందుతాయని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెమళ్లకుంట గ్రామంలోని చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గ్రామ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ నెమళ్లకుంట గ్రామాన్ని దత్తత తీసుకుని ప్రజల అవసరాలకు అనుగుణంగా మినరల్ వాటర్ ప్లాంట్, కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని వినియోగించుకుని ప్రజలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. కేవలం ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే రు.2.35 లక్షలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రు.1 లక్ష ఇవ్వడం ద్వారా ఒక్కో ఇంటికి రు.3.35 లక్షల ఆర్థిక సాయం అందుతున్నట్లు చెప్పారు. గ్రామంలో ఇప్పటికే 26 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆటో బైక్ ఢీ

## ఒకరు మృతి, మరొకరికి గాయాలు





**ఎమ్మిగనూరు,మార్చి,30,(రిపబ్లిక్ న్యూస్ )** మండల పరిధిలోని ముగతి సమీపంలో సోమవారం ఆటో మోటార్ సైకిల్ ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి, మరొకరు గాయపడ్డారు. కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాలు మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన షాషావలి(40)మోటార్ సైకిల్ పై పని నిమిత్తం ఎమ్మిగనూరు కు వస్తుండగా కోసిగి మండలం దొడ్డి బెళగల్ గ్రామానికి చెందిన ఆటో ఎమ్మిగనూరు నుండి మంత్రాలయం వైపు వస్తుండగా ముగతి సమీపంలో ఎదురెదురుగా ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై ఉన్న షాషావలి కు కాలుకు తీవ్ర గాయంతో మృతి చెందారు. ఇదే ప్రమాదంలో నదికైరవాడి గ్రామానికి చెందిన 14 ఏళ్ల నవీన్ కుమార్ అనే బాలుడు ఎమ్మిగనూరుకు రావడానికి మృతుడి మోటార్ సైకిల్ పై లిఫ్ట్ అడిగి వస్తుండగా తీవ్రంగా గాయపడి కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటన పై బాధితుల ఫిర్యాదు మేరకు నందవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య దస్తగిరమ్మ,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# గుత్తి ఆర్ఎస్ రైల్వే క్రీడా మైదానం ఫైనల్ మ్యాచ్ కు హాజరైన గుమ్మనూరు ఈశ్వర్







**గుత్తి మార్చి 30( రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి ఆర్ఎస్ రైల్వే క్రీడా మైదానంలో సోమవారం సాయంత్రం గుత్తి ఆర్ టీం కు గుంతకల్ టీం కు ఫైనల్ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడుయు గుమ్మనూరు ఈశ్వర్ ముందుగా జీఎం సి కె క్రికెట్ అసోసియేషన్ వారు ఘనస్వాగతం పలికారు అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఫైనల్ మ్యాచ్ కు నన్ను పిలవడం చాలా సంతోషకరంగా ఉందని క్రీడలలో ఓటములు గెలుపులు సమానం గెలిచిన వారు ఎక్కువగా ఓడిన వారు తక్కువ అందరూ సమానులే గుంతకల్లు నియోజకవర్గం లో కూడా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తాము మీరు కూడా అందులో పాల్గొనాలని తెలియజేశారు మొదటి బహుమతి 30000 రూపాయలు స్పాన్సర్ చేసిన వారు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు యర్రగుడి రమేష్ గుత్తి ఆర్ఎస్ యువ నాయకులు రాజా విన్నర్స్ గుత్తి ఆర్ఎస్



టీమ్ కు 30,000 వేల రూపాయలు గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా అందించారు రన్నర్స్ టీం గుంతకల్లు టీం కు 20000 రూపాయలను అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ యుగంధర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎం.కే చౌదరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు పృధ్వి ఇనిస్ట్యూట్ సెక్రెటరీ రసూల్ మహేశ్వర్ జోష్ రాఘవేంద్ర చిన్న బాబు పాల్గొన్నారు

# అజాగ్రత్త డ్రైవింగ్‌తో ప్రమాదం

## : ఒకరి మృతి కేసులో డ్రైవర్‌కు జైలు శిక్ష



**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
తేదీ 21.02.2017 నాడు సంజామల మండలం, చిన్న కానాల గ్రామానికి చెందిన రొక్కం వెంకటయ్య o/శీ చిన్న వెంకన్న, అను ఆటో డ్రైవర్ AP 21 TV 6202 నంబరు గల ఆటో ను అతి వేగముగా అజాగ్రత గా, నిర్లక్ష్యము గా నడిపి, ఓర్వకల్లు సమీపములోని తిప్పాయిపల్లి క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా వస్తున్న బోలెరో వాహనము కు ఆటో ఢీ కొట్టి యాక్సిడెంట్ చేసి, ఆటో లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గాయాలు కలిగించి ఒక వ్యక్తి మరణానికి కారణము అయినాడు. సదరు కేసు లో ఫిర్యాది చిన్న మూగి తిమ్మయ్య, s/o పెద్ద శీలన్న r/o చిన్న కానాల గ్రామము, సంజామల మండలము ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఓర్వకల్లు పోలీసు స్టేషన్ SI 1 వీ.చంద్ర బాబు నాయుడు గారు కేసు నమోదు చేసి విచరణ జరిపి ముద్దాయి పై చార్జ్ షీట్ దాఖల చేయడము అయినది. సదరు కేసు లో గౌరవ జీఖీజవీ స్పెషల్ మొబైల్ కోర్ట్, కర్నూల్ జడ్జి ా అనూష గారు ముద్దాయిపై అభియోగించిన నేరములో సక్ష్యులను విచారించగా నేరము ఋజువు కావడము తో ముద్దాయి రొక్కం వెంకటయ్య కు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు .3500/- రూపాయల జరిమానా విధించడం అయినది

# హజ్ యాత్రకు బయలుదేరుతున్న కుటుంబ సభ్యులకు దర్గా కమిటీ వారు సన్మానం



**గుత్తి మర్చి 30 (రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి ఆర్ ఎస్ హజరత్ మాబు సుబహాని నాలుగడ్డ వీధి దర్గా కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు ఆధ్వర్యంలో వెళ్తున్న దర్గా కమిటీ సెక్రెటరీ మరియు దుర్గా కమిటీ మెంబర్స్ వాళ్ళ కుటుంబ సభ్యులతో ఆజాతులకు వెళుతున్న సందర్భంగా వారికి దర్గా కమిటీ తరఫున నుండి సన్మాన కార్యక్రమం నిర్మించడం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ నుంచి వెళ్తున్న హజ్ యాత్రకు వెళుతున్నటువంటి మా సభ్యులను మహత్యం చేయాలని వారి దువాలు చేయాలని మరియు వాళ్ళ మాదిరి అందరినీ కూడా నా దేవుడు హజ్ యాత్ర కోసం వెళ్లడానికి అందర్నీ కూడా ఆ దేవుడు కల్పించాలని మనసారా కోరుకుంటూ వారు హజ్జు యాత్రకు అల్లా చల్లని దీవెనలతో బజ్జీయాత్ర పూర్తిచేసుకుని తిరిగి స్వగ్రామానికి చేరుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నారు. ఇట్లు దర్గా కమిటీ ప్రెసిడెంట్ ఎండి రియాజ్ సెక్రెటరీ సో స్వాగతుల ఖాన్ సిరాజ్ ఇనాద్ భాషా షేక్షావలి ఫయాజ్ ఎస్ ఎస్ ఎండి ఇలియాజ్ ఎండి ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని తహసిల్దార్ కి వినతి పత్రం




**గుత్తి మార్చి 30( రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నందు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆదేశాల మేరకు ఎస్సీ మాదిగ కులానికి చెందిన పేద వారికి ఇంటి స్థలాలు కేటాయించి కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్న ప్రసాద్ మాట్లాడుతూ.. గుత్తి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి దాదాపుగా ఐదు ఎకరాలు ప్రభుత్వ భూమిని కేటాయించి ఎస్సి మాదిగ కులానికి చెందిన ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని కోరారు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్,గుంతకల్లు ఏపీ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ అడవి రాముడు, రజాపురం రామాంజి ,శివరామ్, ఊటకల్లు జయరాముడు,ఎల్లమ్మ తొండపాడు వేంకటేష్ ,రంగప్ప,ఆటో, అంజి ,చెట్నేపల్లి రమణ,ఈరన్న, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరతపై అసత్య ప్రచారం చేస్తే చర్యలు

**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 30,గుత్తి, అనంతపురం జిల్లా**
గుత్తి పట్టణంలో గ్యాస్ కొరత ఉందంటూ అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని గుత్తి సి.ఐ రామారావు హెచ్చరించారు. గత మూడు వారాల్లో గుత్తి గ్యాస్ ఏజెన్సీల ద్వారా సుమారు 19 వేల గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. పట్టణంలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు.ఇటీవల ఒక వివాహిత ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటనను కొందరు గ్యాస్ కొరతతో ముడిపెట్టి అసత్య ప్రచారం చేస్తున్నారని సి.ఐ తెలిపారు. కుటుంబ సమస్యల కారణంగా ఆ వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, దీనికి గ్యాస్ కొరతతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ ఘటనను వక్రీకరించి ప్రచారం చేయడం బాధాకరమన్నారు.

సమాజంలో ఆందోళనలు కలిగేలా, ప్రజలను తప్పుదారి పట్టించేలా అసత్య ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ రామారావు హెచ్చరించారు. ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని సూచించారు. గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని తెలిపారు.

# స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు బడ్జెట్ 2026 – 27 పటిష్ఠ పునాది..

## బడ్జెట్ అవగాహన కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం..







**ఏపీ బ్యూరో, మార్చి 30 - (రిపబ్లిక్ న్యూస్) -**
స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు బడ్జెట్ 2026 – 27 పటిష్ఠ పునాది వేయనుందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మదనపల్లి లో జరిగిన బడ్జెట్ అవగాహన కార్యక్రమంలో స్పష్టం చేశారు. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ లతో కలసి జిల్లా అధికారులతో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలన మరియు ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన బడ్జెట్ 2026-27 అవగాహన కార్యక్రమం భాగంగా, రోడ్లు & భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల గురించి జిల్లా అధికారులకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమంలో దిశా నిర్దేశం చేశారు. బడ్జెట్ అమలు, కేటాయింపులు మరియు లక్ష్యాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టితో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో బడ్జెట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బడ్జెట్ అనేది కేవలం ఆర్థిక పత్రం మాత్రమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి దిశను నిర్దేశించే ప్రణాళిక పత్రమని పేర్కొన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిల్లో ప్రతి అధికారి బడ్జెట్ అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత కీలకమని తెలుపుతూ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ మరియు అభివృద్ధి నిర్ణయాలు ప్రజలకు సుస్పష్టంగా చేరేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు వేదికగా నిలుస్తాయని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు బడ్జెట్ ప్రయోజనాలను అర్థం చేసుకుని వాటిని సద్వినియోగం చేసుకునేలా చేయడం ప్రభుత్వ ప్రధాన







సంకల్పమని వివరించారు. 2014లో రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ తీవ్రమైన ఆర్థిక పరిమితులను ఎదుర్కొన్నప్పటికీ, క్రమబద్ధమైన ఆర్థిక నిర్వహణ మరియు అభివృద్ధి దృక్పథంతో రాష్ట్రం వేగంగా పురోగతి సాధిస్తోందని వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థ నుండి పారిశ్రామిక మరియు సేవారంగాల్లో విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని పేర్కొన్నారు. 2024 – 25లో 11.75% వృద్ధి రేటు నమోదు చేయడం రాష్ట్ర ఆర్థిక బలాన్ని ప్రతిబింబిస్తుందని, స్వర్ణాంధ్రఏ2047 లక్ష్య సాధనకు 15% వృద్ధి రేటు సాధించాల్సిన అవసరముందని అన్నారు. బడ్జెట్ సమగ్రాభివృద్ధికి 2026 – 27 ముఖ్యాంశాలను వివరిస్తూ, మొత్తం రాష్ట్ర బడ్జెట్ రూ. 3,32,205 కోట్లుగా నిర్ణయించబడిందని తెలిపారు.

**సూపర్ సిక్స్ పథకాల అమలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం..**
ముఖ్యంగా "సూపర్ సిక్స్" పథకాల అమలుకు ప్రభుత్వం విశేష ప్రాధాన్యతనిస్తూ భారీ నిధులను కేటాయించిందని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి ప్రత్యక్ష లాభం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్నమయ్య జిల్లాకు మొత్తం రూ. 6,010.53 కోట్లు కేటాయించడం ద్వారా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని మంత్రి వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల కింద కేటాయింపులు సామాజిక భద్రతకు బలమైన బాటనని ఎన్టీఆర్ భరోసా రూ. 988.02 కోట్లు, తల్లికి వందనం రూ. 279.20 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ. 263.63 కోట్లు, దీపం 2.0 రూ. 83.65 కోట్లు, స్త్రీ శక్తి రూ. 68.04 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో రూ. 11.29 కోట్లు కేటాయింపులు జరిగాయని ఈ పథకాల ద్వారా పేదలు, మహిళలు, రైతులు, కార్మికులు వంటి అన్ని వర్గాల ఆర్థిక భద్రతను బలోపేతం చేయడం జరుగుతుందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

**శాఖల వారీ కేటాయింపులు గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం..**
అన్నమయ్య జిల్లాలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం మరియు సామాజిక సంక్షేమ రంగాలకు సమతుల్యంగా నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి రూ. 749 కోట్లు, విద్యా శాఖ రూ. 171 కోట్లు, ఆరోగ్య శాఖ రూ. 156 కోట్లు, మహిళా, శిశు, వికలాంగులు & వృద్ధుల సంక్షేమ శాఖ రూ. 152 కోట్లు కేటాయింపులు జరిగాయని మంత్రి పేర్కొన్నారు.

**నియోజకవర్గాల వారీ అభివృద్ధి కేటాయింపులు..**
మదనపల్లె రూ. 991.72 కోట్లు, రాయచోటి రూ. 1,756.29 కోట్లు, పీలేరు రూ. 1,619.88 కోట్లు, తంబళ్లపల్లె రూ. 926.16 కోట్లు, పుంగనూరు రూ. 716.48 కోట్లు ఈ కేటాయింపుల ద్వారా సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు.

**అధికారులకు దిశానిర్దేశం ప్రజలకు ప్రయోజనం చేరాలి..**
బడ్జెట్ కేటాయింపులు కేవలం పత్రాల పరిమితిలో ఉండకుండా, ప్రజలకు వాస్తవ లాభాలుగా మారేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి రూపాయి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాల లబ్ధి పూర్తి స్థాయిలో అందేలా కృషి చేయాలని తెలిపారు.



**స్వర్ణాంధ్ర@2047 భవిష్యత్ దిశగా రాష్ట్ర ప్రగతి..**


స్వర్ణాంధ్ర@2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో బడ్జెట్ 2026-27 కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత మరియు సమర్థ పరిపాలనతో ఈ లక్ష్యాన్ని సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజలు పాల్గొన్నారు

# భూ హక్కుదారులకు.. మ్యుటేషన్ చిక్కులు






- భూ రికార్డుల్లో గందరగోళం
- అక్రమదారులకు ఈజీ మార్గం
- అక్రమార్కులతో అధికారులు కుమ్మక్కు
- ఏళ్ల తరబడి కార్యాలయాలు చెట్టు ప్రదక్షిణలే
- ఉన్నతాధికారులు సమస్యలకు పరిష్కారం చూపాలి



**రిపబ్లిక్ ప్రతినిధి, మార్చి 30, అనంతపురం**
వారసత్వంగా ఓ కుటుంబానికి వచ్చిన భూమిని రెవెన్యూ అధికారులు అనధికారికంగా రికార్డులు తారుమారు చేసి ఉన్నఫలంగా మరొక వ్యక్తులకు అప్పనంగా కట్టబెట్టారు. దీంతో ఆ కుటుంబం ఏళ్ల తరబడి భూ బాధితులు గానే మిగిలింది. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ బాధిత కుటుంబం సంవత్సరాల తరబడి తిరిగినప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదు. దీంతో ఉన్నఫలంగా భూములను కోల్పోవడమే కాకుండా... ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. కానీ భూ సమస్య సమస్యగానే మిగిలింది. భూ హక్కుదారులుగా ఉన్న వారి భూములను కొందరు అక్రమార్కులకు అప్పనంగా కట్టబెట్టి రెవెన్యూ అధికారులు వారితో కుమ్మక్కై లక్షల రూపాయలకు అమ్ముడుపోయారు. దీంతో 40 ఎకరాలకు పైగా అక్రమార్కుల పేరిట ఫేక్ పట్టాదారు పాసుబుక్కులను సృష్టించారు. వాటిని అదునుగా చేసుకొని అక్రమార్కులు వారి పేర్లమీద అనధికారికంగా వన్ బి, అడంగల్ ఆన్లైన్లో నమోదు చేసుకున్నారు. దీంతో వారికి ఇన్పుట్ సబ్సిడీ,రైతు భరోసా పథకం, క్రాఫ్ లోన్లు వివిధ ప్రభుత్వ పథకాలు వారి ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయి. వీటిని ఆసరా చేసుకున్న అక్రమార్కులు అన్యాక్రాంతంగా భూములను ఆక్రమించుకున్నారు. వారసత్వంగా ఓ కుటుంబానికి చెందిన భూములలో దౌర్జన్యంగా సాగు చేసుకుని దాడులకు తెగబడుతున్నారు. రెవెన్యూ అధికారులే ఈ దాడులను చేయిస్తున్నారు. దీంతో భూ హక్కుదారులు భూములు కోల్పోయి, అక్రమార్కుల చేతుల్లో బలైపోయారు. ఇంత జరుగుతున్న మండల తహసిల్దార్ అక్రమార్కులకు అమ్ముడుపోయి లక్షల రూపాయలను సొమ్ము చేసుకుని భూహక్కుదారులపైనే భౌతిక దాడులు దగ్గరుండి చేయించడం రెవిన్యూ శాఖకే సిగ్గుచేటు..

### వివిధ ఆసుపత్రుల ఖర్చు రూ.6 లక్షల రూపాయలు

భూహక్కుదారులను పొలంలో మాట్లాడుదాం రండి అని నమ్మబలికి అక్రమార్కులను పిలిపించి ఏకంగా భూహక్కుదారులపైనే దాడి చేయించారు. దాడిలో గాయపడిన భూహక్కుదారుడు కుడి కాలుకు పెద్ద గాయం అయింది. దీంతో గాయపడిన కాలుని వివిధ ఆసుపత్రులలో వైద్యం చేయించారు. అయితే అనేక మార్లు వైద్యం చేయించడం వల్ల దాదాపుగా రూ.6 లక్షల రూపాయలు ఖర్చయిందని యజమాని వాపోతున్నారు. మండల తహసిల్దార్ దగ్గరుండి భౌతిక దాడులు చేయించడం ఒక ఎత్తు అయితే.... ఊహక్కుదారులపై అక్రమార్కులు చుట్టుముట్టి దాడి చేస్తుంటే వీడియోలు తీసి పైశాచిక ఆనందం పొందారు. ఉన్నపలంగా భూ హక్కు దారుడి పై అక్రమార్కులతో దాడి చేయించడం వల్ల ప్రాణాపాయ స్థితిలో నుంచి బయటపడ్డాడు. గాయపడిన కాలుతోనే వందలసార్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఏ ఒక్క రెవిన్యూ అధికారి కూడా స్పందించకపోవడం గమనార్హం.

### రెఅధికారులకు అడిగినంత ముడుపులు కట్టబెట్టారు

గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామ రెవెన్యూ పొలంలో ధనలక్ష్మి భర్త మునెప్ప వీరికి సర్వేనెంబర్ 55.9.86 ఎకరాలు, సర్వే నెంబర్ 56,12.58 ఎకరాలు, సర్వేనెంబర్ 111.8.17 ఎకరాలు, సర్వేనెంబర్ 112.10.97 ఎకరాల భూమి ఇలా నాలుగు సర్వే నంబర్ల మీద దాదాపుగా 41.58 ఎకరాల భూమి నలుగురు కొడుకుల పేర్లపై ఉంది. 1. గంప మల్లన్న (లేట్),2. నాగ మునయ్య, 3. రామాంజనేయులు, 4. గోపాల్ అనే వ్యక్తులకు వారసత్వంగా వచ్చింది. 1965 డాక్యుమెంటేషన్ ప్రకారం నలుగురు కొడుకులకు ఒక్కొక్కరికి కొంత భూమి చొప్పున 1972లో ముగ్గురు వ్యక్తుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ అయింది. ఎన్నో ఏళ్లుగా ఆ భూమిలో అనుభవంలో ఉండి సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారు. గత కొన్ని ఏళ్ల క్రితం తల్లిదండ్రుల ఆస్తిగా వచ్చిన ఈ భూమిపై కొందరు అక్రమార్కులకు కన్నుబడింది. దీంతో ఎలాగైనా కాజేయాలని కుట్రపన్నారు. అనుకున్నదే అదునుగా రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై వారికి అడిగినంత ముడుపులు కట్టబెట్టి భూములు కాజేశారు.

### 1965లో కదిరప్ప తన కూతురుపై రిజిస్టర్ చేయించారు

జోగన్న ఆస్తి కొడుకు కదిరప్పకు వంశపార్యపర్యంగా సంక్రమించింది. 1965లో ఏకైక వారసురాలు ధనలక్ష్మి పేరు కదిరప్ప రెండు సర్వే నెంబర్లలో ఉన్న భూములను తన కూతురుపై రిజిస్టర్ చేయించారు. హక్కు కలగడానికి సర్వే నంబర్ లలో 55,56 లో 11.22 ఎకరాల భూమి హక్కుకలగడానికి రాసిచ్చాడు. దీంతో ఆ భూమి మొత్తం 41.58 ఎకరాల భూమి ఆమె వచ్చింది. అనంతరం ఆమె కొడుకులు ముగ్గురు సర్వే నంబర్ 111,112 లలో 6 ఎకరాల భూమిని ఆమె రాసిచ్చారు.

### ఆర్డీఓ కోర్టులో వీరికి ఆర్డర్ అయ్యింది

దీంతో జోగన్న,ధనలక్ష్మమ్మ,నాగమునయ్య,సుంకన్న అనే వ్యక్తులకు హక్కు కలగడం వల్ల ఆర్డీఓ కోర్టు లో 2013 పైన కేసువేయడం జరిగింది. 2020 లో ఆర్డీఓ కోర్టు లో కేసు గెలిచారు. దీంతో ఆర్డీఓ కోర్టులో వీరికి ఆర్డర్ అయ్యింది. అనంతరం కోర్టు ఉత్తర్వులు మేరకు ఎంక్వైరీ చేసి వీరికి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చెయ్యమని కోర్టు ఉత్తర్వులిచ్చింది. మ్యుటేషన్ ఆన్ లైన్ లో చేసి రెవెన్యూ అధికారులవద్ద రికార్డులు పెట్టుకున్నారు. 2021 నుంచి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిప్పుతూనే ఉన్నారు.
అధికారులు పనిచేయాల్సివున్నా కూడా చెయ్యకుండా కాలయాపన చేస్తున్నారు. గత తహసీల్దార్ రాము అక్రమార్కుల పై ఆన్ లైన్ లో నమోదు చేసి ... ఏం చేసుకుంటావో అని భూ హోకుదారున్ని బెదిరించాడు.

### దగ్గరుండి దాడి చేయించిన తహసిల్దార్ రమాదేవి

ప్రస్తుత తహసిల్దార్ రమాదేవి ని ఆశ్రయించగా ..పొలం లోకి వెళ్దామని నమ్మబలికి... భూమిని ఆక్రమించిన అక్రమార్కులతో కుమ్మక్కై వారిచేత దాడి చేయించింది. అంతటితో అంగకుండా వీడియో తీస్తూ పైచాచిక ఆనందం పొందింది. కేసులుకట్టమని బ్రతిమాలినా కూడా ఆమె కేసులు కట్టడంలేదు. పదిమందితో దాడిచేయించి, అక్రమార్కులతో చంపుతానని బెదిరిస్తోంది. దీంతో భయపడి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నాను. నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉంది. మాకు ఏమిజరిగినా...మండల తహసీల్దార్ రమాదేవి బాధ్యతవహించాలి. అయితే ఆమె తప్పుడు నివేదికలు తయారు చేసి...ఆర్డీఓ,కలెక్టర్ లను తప్పుదోవ పట్టిస్తూ...పబ్బం గడుపుతోంది. అందులో భాగంగా తమకు కావాల్సిన 41.58 ఎకరాల భూమిని ప్రస్తుతం మ్యుటేషన్ చేసియున్నాము. వెంటనేన జిల్లా కలెక్టర్ స్పందించి రెవెన్యూ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని భూ హక్కుదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు,వన్ బి, అడంగల్ ఆన్ లైన్లో తమ పేర్లమీద నమోదు చెయ్యాలని
వారు విజ్ఞప్తి చేశారు.

---

# పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**జిల్లాలో ఘనంగా లబ్ధిదారుల గృహ ప్రవేశాలు.**
**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్.**






**కర్నూలుమార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -**
పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్ తెలిపారు.
సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల గృహ ప్రవేశాల సందర్భంగా జోహారాపురం లోని నజీబున్నిస బేగం, షేక్ గౌస్ బాషా ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పాల్గొని సంప్రదాయబద్ధంగా ప్రభుత్వం తరఫున కొత్త బట్టలను లబ్ధిదారులకు బహూకరించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ గతంలో అద్దె ఇళ్లకు నెలకు ఎంత కిరాయి చెల్లించేవారు, ఇప్పుడు సొంత ఇళ్లు గృహ ప్రవేశం చేసుకున్న తర్వాత ఎలా అనిపిస్తుందని లబ్ధిదారులను ఆరా తీశారు.. గతంలో అద్దె ఇళ్లలో నెలకు కిరాయి చెల్లించడానికి చాలా ఇబ్బందులు పడేవారమని, అటువంటి తరుణంలో 2025 నవంబర్ లో సచివాలయంలో దరఖాస్తు చేసుకోగా వెంటనే మాకు శాంక్షన్ అయిన డబ్బుతో గృహమును నిర్మించుకొని ఈరోజు గృహ ప్రవేశం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు తమ యొక్క ఆనందాన్ని మంత్రి, కలెక్టర్ లతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్లు కట్టించుకోవడం అనేది ఒక కల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను ఒక ఎమోషన్‌గా పరిగణిస్తూ, వీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేదవాడి ఇళ్ల నిర్మాణాల కలను సాకారం చేస్తున్నారన్నారు. పిఎంఏవై (ప్రధాన మంత్రి ఆవాస్ యోజన) పథకాలను సరిగ్గా వినియోగించుకుంటే, లబ్ధిదారులకు రూ. 2.5 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందన్నారు. అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలన్నారు. ఇప్పటికే ఇళ్లు పూర్తి చేసుకున్న వారు గృహప్రవేశం చేసుకొని చాలా సంతోషంగా ఉన్నారన్నారు.
ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పురసేవ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని మంత్రి కోరారు. ఈ యాప్ లో నమోదైన సమస్యలు నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి డ్యాష్‌బోర్డ్ కు అనుసంధానించబడి ఉంటాయని, దీనివల్ల జవాబుదారీతనం మరింత పెరుగుతుందని మంత్రి వివరించారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 10 సూత్రాలలో భాగంగా ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్లు ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు.
జిల్లాలో ఇంకా 17 వేల మందికి ఇళ్ల స్థలాలు కావలసిన అవసరం ఉందని, దానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. పీఎం ఏవై 2.0 అర్బన్ కింద ఈరోజు లబ్ధిదారుల గృహ ప్రవేశాలు చేయడం జరిగిందన్నారు. పి ఎం ఏ వై 2.0 అర్బన్ లో వార్షిక ఆదాయం 3 లక్షల లోపు ఉండి, సొంత స్థలం ఉన్న వారికి రూ. 2.50 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇప్పటివరకు ప్రస్తుతం జిల్లాలో 2,600 ఇళ్లు మంజూరయ్యాయి, అందులో 1,000 ఇళ్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులను అక్టోబర్ లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా ఇంటి స్థలం ఉండి 3 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నట్లయితే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. పీఎం ఏవై 2.0 గ్రామీణ కింద స్వీకరించిన దరఖాస్తులలో 30,000 మంది అర్హులుగా ఉన్నారన్నారు. సంబంధిత వారికి యూనిట్ ధర 2.39 లక్షలతో ఇళ్లు మంజూరు చేయబడతాయన్నారు. పి ఎం ఏ వై 1.0 కి సంబంధించి గతంలో మంజూరైన 53,000 ఇళ్లలో 30,000 పూర్తయ్యాయన్నారు. మిగిలిన 20,000 ఇళ్లను సెప్టెంబర్ 2026 లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ాజ, దీజ మరియు ాు లబ్ధిదారులకు అదనంగా ₹0,000 నుండి ₹0,000 వరకు సాయం అందించామన్నారు.






అంతకముందు కర్నూలు నగరంలోని శరీన్ నగర్ లో నాగన్న, లక్ష్మీదేవి ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమమును కలెక్టర్ ప్రారంభించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు సంప్రదాయబద్ధంగా ప్రభుత్వం తరఫున కొత్త బట్టలను కలెక్టర్ బహూకరించారు.
కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !



**అమరావతి,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -** ఎండలు ముదురుతున్నాయి. ఇప్పుడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజాప్రయోజనం కనిపించదని తెలుసుకోవాలి. ఈ క్రమంలో ప్రజలు జాగరూకులై ఉండాల్సిందే. ఏటా ఎండాకలం అనగానే మంచినీటి సమస్య, సాగునీట సమస్యలు వస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పక్కా ప్రణాళికలు లేకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, తెలుగు రాష్ట్రాల్లోనూ సాగు,తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చివరి భూములకు నీరు అందక అప్పుడే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం అనేక జిల్లాల్లో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదు. జనాభా పెరుగుదల కారణంగా నీటి సరఫరా సమస్యలు వస్తున్నాయి. నీటి వనరులు లేని ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం నీరుగారి పోతోంది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమవు తుందని గుర్తించడం లేదు. భూమిలో బోర్లు వేసి నీటిని తోడుతున్నా, నీటిని రీఛార్జ్ చేయలేక పోతున్నాం. మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం. అని గుర్తించి అందుకు అనుగుణంగా గట్టి చర్యలు తీసుకోవడం లేదు. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరగడం లేదు. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. నీటి సమస్య ముందుగా బాధించేది మహిళలనే. ఇప్పటికీ ట్రైబల్ ఏరియాలో నీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలకు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయిం పులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మిషన్ భగీరథ ప ఏరుతో భారీ కుంభ కోణం చేసిన గత బిఆర్ఎస్ పాలకులు దానిని కప్పిపుచ్చుకునేందుకు నానా గడ్డీ కరుస్తున్నారు. చెరువుల పునరుద్దరణ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు దండుకున్నారు. మనకు జీవనదులు, సహజ నీటి చెరువులు పుష్కలంగా ఉన్నా వాటి నీటిని పూర్తిస్థాయిలో వాడుకునేలా ప్రయత్నాలు జరగడం లేదు. జరిగే ప్రయత్నాల వెనక భారీ కుంభకోణాలు దాగి వుంటున్నాయి. జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తే, బొట్టు బొట్టు భద్రం చేస్తే.. ప్రజలు నీటి గండం నుంచి గట్టెటెక్కుతారు. నదీ జలాలలను సక్రమంగా పొలాలు, ఇళ్లకు మళ్లించేలా ప్రణాకలు చేపట్టలి. రాష్ట్రాల మధ్య జలజగడాలను ఆపి, నీటి సద్వినియోగం చేసుకోవాలి. ఏటా లక్షల క్యూసెక్కులు సముద్రం లో కలిసి పోకుండా ప్రణాళికులు చేపట్టాలి. అప్పుడే సాగు, తాగునీటి సమస్యలకు చెక్ పడుఉతంది.

# నవనీత కృష్ణాలంకారంలో రాములవారు


**స్వామిని దర్శించుకుని పులకించిన భక్తులు -ఒంటిమిట్ట కళ్యాణానికి తిరుమల శ్రీవారి లడ్డూ**





**ఒంటిమిట్ట,,మార్చి 30 (గుడివాడ మెయిల్):** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం నవనీత కృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఏప్రిల్ 1వ తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్టలో జరిగే శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు 85 వేల తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేశారు. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ 1లో శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్‌ను టీటీడీ ఒక బృహత్కార్యక్రమంగా నిర్వహించింది. ఈ లడ్డూల ప్యాకింగ్ కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి సేవకులు అపార భక్తి, శ్రద్ధలతో పాల్గొన్నారు. తిరుమల ఎస్టేట్స్ అధికారి,డిప్యూటీ ఈవో వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో లడ్డూ ప్యాకింగ్ నిరంతరాయంగా సాగింది. లడ్డూల ప్యాకింగ్, లోడింగ్, రవాణా వంటి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.

# ఆర్థిక సంవత్సరం చివరి రోజున... కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు



**అమరావతి,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -** ఈ ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ రోజున భారత స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనలు దేశీయ సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ పరిణామాలతో పెట్టుబడిదారులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో సెన్సెక్స్, నిఫ్టీ కుప్పకూలాయి.సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,635.67 పాయింట్లు నష్టపోయి 71,947.55 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, నిఫ్టీ 488.20 పాయింట్లు పతనమై 22,331.40 వద్ద ముగిసింది. టెక్నికల్‌గా చూస్తే, నిఫ్టీ కీలకమైన 22,500 మద్దతు స్థాయిని కోల్పోవడం మార్కెట్‌లో మరింత బలహీనతకు సంకేతమని విశ్లేషకులు చెబుతున్నారు. 22,500–22,600 స్థాయి నిఫ్టీకి తక్షణ నిరోధకంగా మారవచ్చని అంచనా వేస్తున్నారు.

ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ షేర్లు నిఫ్టీలో టాప్ లూజర్లుగా నిలిచాయి. సెన్సెక్స్ ప్యాక్‌లో టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ మాత్రమే లాభపడగా.. బజాజ్ ఫైనాన్స్, ఇండిగో, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి షేర్లు భారీగా నష్టపోయాయి.

లార్జ్‌క్యాప్ షేర్లతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.68 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.66 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. మిడిల్ ఈస్ట్‌లో ఇరాన్ దాడులు విస్తరించడం, ఘర్షణల్లోకి హౌతీలు ప్రవేశించడం, అమెరికా బలగాల మోహరింపు వంటి పరిణామాలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలను పెంచాయని, దీంతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడుల వైపు మళ్లారని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన**




**వాషింగ్టన్,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -** ఇరాన్‌కు అత్యంత కీలకమైన, ఆర్థిక జీవనాడి అయిన ఖర్గ్ ద్వీపాన్ని అమెరికా స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఒక్కసారి తీవ్ర దాడులు మొదలుపెడితే, ఖర్గ్ ద్వీపాన్ని చాలా తేలికగా స్వాధీనం చేసుకుంటామని అన్నారు. 'ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడం అమెరికాకు పెద్ద విషయం కాదు. మా ఎదుట చాలా ఆప్షన్లు ఉన్నాయి. ఆ ద్వీపాన్ని మేం స్వాధీనం చేసుకోవచ్చు.. చేసుకోకపోవచ్చు. కొన్నాళ్లు మా ఆధీనంలో ఉంచుకోవచ్చు. ఇరాన్ వద్ద ఆత్మరక్షణ కోసం ఇంకేమీ మిగలలేదని అనుకోవడం లేదు. కానీ, ఒక్కసారి మేం దాడి మొదలుపెడితే.. ఖర్గ్ ద్వీపాన్ని చాలా సులభంగా స్వాధీనం చేసుకుంటాం. ఇరాన్‌పై భూతల దాడులు చిట్టచివరి ఆప్షన్ మాత్రమే' అని ట్రంప్ పేర్కొన్నారు అంతేకాదు.. ఇరాన్ హర్మూజ్‌లో టోలు వసూలుచేస్తున్నట్లు వచ్చిన వార్తల పైనా ట్రంప్ స్పందించారు. అదే నిజమైతే అమెరికా దానిని రెండు నిమిషాల్లో మూసేయిస్తాయని భరోసా ఇచ్చారు. సౌదీ, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ దేశాలు ఇరాన్‌పై తిరగబడుతున్నాయన్నారు. ఇక అమెరికా యుద్ధనౌక యూఎస్ఎస్ ట్రిపోలి దాదాపు 3,500 మంది మెరైన్లతో పశ్చిమాసియాకు చేరుకొంది. ఇది ఈనెల 27న తమ సెంట్రల్ కమాండ్ పరిధిలోకి వచ్చినట్లు అధికారులు ధ్రువీకరించారు. యూఎస్ఎస్ ట్రిపోలిపై ఎఫ్–31లు సహా పలు యుద్ధ విమానాలను మోహరించవచ్చు. యూఎస్ఎస్ బాక్సర్‌తోపాటు శాన్‌డిగో నుంచి వచ్చిన ఇతర నౌకాదళ యూనిట్లు, అదనపు బలగాలూ పశ్చిమాసియాకు చేరుకున్నాయి.

# నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగసంస్థలను సమీక్షించాలి

**సింగరేణికి సమంబందించి పలు సూచనలు చేసిన కాగ్**



**హైదరాబాద్,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్)** -తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలపాలు, లాభ నష్టాలపై కాగ్ నివేదిక విడుదల అయింది. 2023 మార్చి వరకు పబ్లిక్ సెక్టార్ పనితీరుపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటింగ్ జనరల్ కాగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వరంగ సంస్థలకు కాగ్ పలు సిఫారసులు చేసింది. నష్టాల్లో ఉన్న కంపెనీల పనితీరుని సమీక్షించాలని సూచించింది. నష్టాల్లో ఉన్న కంపెనీలను ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదా పూర్తిగా మూసివేయడం చేయాలని పేర్కొంది. అలాగే సింగరేణి కంపెనీకి కూడా పలు సూచనలు చేసింది. ఓబీఆర్ కాంట్రాక్టుల్లో భద్రతా నిబంధనలు మార్చాలని, బొగ్గు రవాణా ఛార్జీలను సమీక్షించాలని సూచించింది. తవ్విన గనులను తిరిగి నింపడానికి నది ఇసుకకు బదులు ప్రాసెస్ చేసిన బూడిద లేదా గనుల ఉపరితల పదార్థాలను వాడాలని తెలిపింది.రాష్ట్రంలో మొత్తం 83 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నట్లు, వాటిలో 16 సంస్థలు మూతపడినట్టు లేదా లిక్విడేషన్‌లో ఉన్నట్టు నివేదిక వెల్లడించింది. మిగిలిన 67 సంస్థల్లో 49 ఖాతాలు సమర్పించడంలో ఆలస్యం చేశాయని పేర్కొంది. దీంతో కేవలం 18 సంస్థల పనితీరే విశ్లేషణకు తీసుకున్నట్టు కాగ్ వెల్లడించింది. విశ్లేషణకు తీసుకున్న 18 సంస్థల్లో 11 నష్టాల్లో ఉన్నాయని, కేవలం 6 సంస్థలు మాత్రమే లాభాల్లో ఉన్నాయని కాగ్ తెలిపింది. తొమ్మిది సంస్థల నెట్ విలువ పూర్తిగా నష్టాలతో కరిగిపోయినట్టు వెల్లడించింది. 71 సంస్థలు సమయానికి ఖాతాలు సమర్పించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. 15 సంస్థల్లో 9 స్వతంత్ర డైరెక్టర్ల నియామకం చేయలేదని, ఎక్కడా ఇండిపెండెంట్ డైరెక్టర్ల సమావేశాలు నిర్వహించలేదని పేర్కొంది. 5 సంస్థల్లో ఆడిట్ కమిటీ లేదని, 9 సంస్థల్లో ఎన్ఆర్సీ కమిటీ ఏర్పాటు కాలేదని తెలిపింది.

# బంగారం ధరల్లో ఒడిదుడుకులు

**స్వల్పంగా తగ్గిన పసిడి రేట్లు**

**హైదరాబాద్,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం ధరలు రోజు రోజుకూ తగ్గుతున్నాయి. డాలర్ రేటు పెరగటం బంగారం ధరలు పతనమవ్వడానికి మరో కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. గతేడాది పెట్టుబడిదారులకు అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన బంగారం.. ఇప్పుడు కంటతడి పెట్టిస్తోంది. యుద్ధం మొదలవ్వడానికి ముందు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1.90 లక్షల రూపాయల వరకు వెళ్లింది. యుద్ధం మొదలవ్వగానే బంగారం ధరలు ధమాల్ అని పడిపోయాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ బంగారం ధర 1,48,090 దగ్గర.. 22 క్యారెట్ బంగారం ధర 1,35,750 దగ్గర.. 18 క్యారెట్ బంగారం ధర 1,11,070 దగ్గర ట్రేడ్ అయింది. సోమవారం 24 క్యారెట్‌పై 810 రూపాయలు.. 22 క్యారెట్‌పై 750 రూపాయలు.. 18 క్యారెట్‌పై 610 రూపాయలు తగ్గింది. సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో.. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ బంగారం ధర 1,47,280 దగ్గర.. 22 క్యారెట్ బంగారం ధర 1,35,000 దగ్గర.. 18 క్యారెట్ బంగారం ధర 1,10,460 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# ప్రైవేట్ బస్సుల తనిఖీలు ముమ్మరం

**976 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల తనిఖీ -నిబంధనలు ఉల్లంఘించిన 193 బస్సులపై కేసులు**


**ప్రయాణికుల భద్రత కోసమే అన్న మంత్రి రాంప్రసాద్**



**అమరావతి,మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -** ఏపీలో రోడ్డు ప్రమాదాల నివారణెళి ధ్యేయంగా రవాణ శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా.. ఓవర్ లోడ్‌తో నడుపుతున్న ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాలు, సరిహద్దు చెక్ పోస్టుల వద్ద రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 976 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న, నిబంధనలు ఉల్లంఘించిన 193 బస్సులపై కేసులు నమోదు చేసి, భారీగా జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రధాన పాయింట్లలో ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొంతమంది బస్సు యజమానులు ఇష్టానుసారంగా వాణిజ్య సరుకులను తరలిస్తూ.. అధిక లోడ్‌తో బస్సులను నడుపుతున్నారని చెప్పారు. భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ విధిగా నిబంధనలను పాటించాలని చెప్పారు. ప్రయాణికుల క్షేమమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని మంత్రి పేర్కొన్నారు.

# రామ్ చరణ్ బీస్ట్ లుక్..

## ఆ కండల వెనుక రహస్యం ఇదే!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన కొత్త చిత్రం 'పెద్ది' కోసం అద్భుతమైన శారీరక మార్పుతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇటీవల ఆయన పుట్టినరోజు సందర్భంగా విడుదలైన టీజర్‌లో, మట్టి అఖారాలో కుస్తీ పడుతున్న పహిల్వాన్‌గా కనిపించి అభిమానులకు భారీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. గ్రామీణ క్రికెటర్‌గా కనిపించిన చరణ్, ఒక్కసారిగా ఈ రఫ్ అండ్ టఫ్ లుక్‌లో దర్శనమివ్వడంతో సోషల్ మీడియాలో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ హాట్ టాపిక్‌గా మారింది.

అయితే, ఈ బీస్ట్ లుక్ వెనుక ఉన్న అసలు రహస్యం అందరినీ మరింతగా ఆకట్టుకుంటోంది. పూర్తిగా శాకాహారం తీసుకుంటూనే చరణ్ ఈ ఫిజిక్‌ను సాధించడం విశేషం. గడిచిన ఎనిమిది నెలలుగా ప్రతిరోజూ ఉదయం 5:30 గంటలకే నిద్రలేచి కఠినమైన శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నప్పటికీ, తన శిక్షణకు ఏమాత్రం ఆటంకం కలగకుండా నియమాలను పాటిస్తూనే ఈ బాడీని బిల్డ్ చేశారు. ఈ శిక్షణలో భాగంగా 'గద' (ముగ్ధార్) అనే సాంప్రదాయ వ్యాయామ పరికరాన్ని ఆయన విరివిగా ఉపయోగించినట్లు తెలుస్తోంది. టీజర్‌లో గదను తిప్పుతూ కనిపించిన దృశ్యాలు ఆయన శ్రమకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.సాధారణంగా కండలు పెంచాలంటే మాంసాహారం తప్పనిసరి అనే అభిప్రాయాన్ని చరణ్ పటాపంచలు చేశారు. కేవలం కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు వంటి ప్రకృతి సిద్ధమైన ఆహారంతోనే అంతర్జాతీయ స్థాయి ఫిజిక్ సాధ్యమని నిరూపించారు. గతంలో సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్ వంటి స్టార్లు కూడా శాకాహారంతోనే ఫిట్‌నెస్ సాధించి ఆదర్శంగా నిలవగా, ఇప్పుడు చరణ్ కూడా అదే బాటలో నడుస్తూ యువతకు స్ఫూర్తినిస్తున్నారు.ఇక సినిమా విషయానికొస్తే, క్రికెటర్‌గా మొదలై పహిల్వాన్‌గా మారే పాత్ర ప్రయాణాన్ని ఇందులో చూపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. గత చిత్ర పరాజయం తర్వాత ఈ సినిమాతో చరణ్ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేస్తారని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# హనీ రోజ్‌కు చేదు అనుభవం

తెలుగు, మలయాళ చిత్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ హనీ రోజ్‌కు కేరళలో అనూహ్యమైన రీతిలో ఒక చేదు అనుభవం ఎదురైంది. అభిమానుల అత్యుత్సాహం శృతిమించడంతో ఆమె తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. కేరళలోని ఒక నూతన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వెళ్లిన సందర్భంలో ఈ ఘటన చోటుచేసుకుంది.హనీ రోజ్‌ను చూడటానికి వేల సంఖ్యలో అభిమానులు మాల్ వద్దకు చేరుకున్నారు. ప్రారంభంలో పరిస్థితి సజావుగానే ఉన్నప్పటికీ, ఆమె లోపలికి వెళుతున్న సమయంలో ఒక్కసారిగా జనం సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు అభిమానం ముసుగులో హద్దులు దాటారు. సెల్ఫీ తీసుకునే నెపంతో ఆమెకు అత్యంత దగ్గరగా రావడమే కాకుండా, ఏకంగా ఆమె నడుమును తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారు.అనూహ్యంగా ఎదురైన ఈ పరిణామంతో హనీ రోజ్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. తనను ఇబ్బంది పెడుతున్నారని గ్రహించిన ఆమె, వెంటనే ఆ వ్యక్తుల నుంచి దూరంగా జరిగి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. తారల పట్ల గౌరవం ఉండాలి కానీ, ఇలాంటి వికృత చేష్టలు సరికాదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు



# సరికొత్త కథ, కథనాలతో..

ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి శ్రీకాంత్ మొగదాసు - చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న వినూత్న కథాచిత్రం 'మిరాకిల్'లో హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సీనియర్ హీరోలు సురేష్, శ్రీరామ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో రణధీర్ బీసు హీరో. 'సత్య గ్యాంగ్, 'ఫైటర్ శివ' చిత్రాల దర్శకుడు ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం మూడో షెడ్యూల్ హైదరాబాద్ పరిసర గ్రామమైన 'కొండమడుగు'లో పూర్తిచేసుకున్న సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు, యూనిట్ సభ్యులందరి సమక్షంలో ప్రెస్ మీట్ నిర్వహించింది 'మిరాకిల్' చిత్రబృందం. తన కెరీర్ బెస్ట్ ఫిల్మ్‌గా 'మిరాకిల్' నిలిచిపోతుందని ప్రకటించడం ద్వారా ఈ చిత్రంపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది హీరోయిన్ హెబ్బా పటేల్. ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ.. 'ఇప్పటి వరకు మన ఇండియన్ స్క్రీన్‌పై రాని సరికొత్త కథ, కథనాలతో తెరకెక్కుతోంది ఈ చిత్రం' అని తెలిపారు.



# దిల్ రాజు, వంశీ పైడిపల్లితో సల్మాన్ ఖాన్ కొత్త సినిమా.. అధికారిక ప్రకటన

బాలీవుడ్ సీనియర్ హీరో సల్మాన్ ఖాన్ తన అభిమానులకు ఒకేసారి రెండు శుభవార్తలు అందించారు. ఒకవైపు తన కొత్త సినిమాను ప్రకటిస్తూనే, మరోవైపు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన తన తండ్రి సలీం ఖాన్ క్షేమంగా ఇంటికి చేరిన విషయాన్ని పంచుకున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు వంశీ పైడిపల్లితో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నట్టు సల్మాన్ అధికారికంగా ప్రకటించారు.

ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. "ఈ ఏప్రిల్ నుంచి దిల్ రాజు, వంశీ పైడిపల్లిలతో కలిసి దిల్, దిమాగ్, జిగర్‌తో వస్తున్నా" అంటూ తన కొత్త సినిమాపై అప్‌డేట్ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనప్పటికీ, ఇది ఒక భారీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా పలు లొకేషన్లలో విస్తృతంగా షూటింగ్ జరపాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ సినిమాను 2027 ఈద్ నాటికి విడుదల చేసే అవకాశాలున్నాయని మీడియా వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి' అనే యుద్ధ నేపథ్య చిత్రంలో నటిస్తున్నారు. అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో చిత్రాంగద సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఆయన ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన 'సికిందర్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించారు.




ఇక వ్యక్తిగత విషయానికొస్తే, ఈ నెల 21న జరుపుకున్న ఈద్ పండుగ సందర్భంగా సల్మాన్ తన తండ్రి సలీం ఖాన్‌ను అభిమానుల ముందుకు తీసుకొచ్చారు. కొద్ది రోజుల క్రితం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సలీం ఖాన్‌ను వీల్ చైర్‌లో తన గెలాక్సీ అపార్ట్‌మెంట్ బాల్కనీలోకి తీసుకువచ్చి, అభిమానులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వీడియోను షేర్ చేస్తూ.. "ఈద్ ముబారక్. మీ ఆశీస్సులకు ధన్యవాదాలు. నాన్న ఇంటికి వచ్చేశారు" అని సల్మాన్ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా సల్మాన్ కుటుంబ సభ్యులందరూ ఆయన వెంట ఉన్నారు. రచయిత జావేద్ అక్తర్‌తో కలిసి సలీం-జావేద్ ద్వయంగా 'షోలే', 'దీవార్', 'జంజీర్', 'డాన్' వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సలీం ఖాన్ కథ అందించిన విషయం తెలిసిందే.




# కిరణ్ అబ్బవరం.. ఇకపై మరో లెక్క..

యంగ్ హీరోల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కిరణ్ అబ్బవరం ప్రస్తుతం మంచి ఫామ్ లో కొనసాగుతున్నారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఇటీవల విడుదలైన సినిమాలతో వరుస విజయాలు అందుకోవడంతో ఆయనను మినిమమ్ గ్యారంటీ హీరోగా అంతా భావిస్తున్నారు. ఆ హిట్స్ ప్రభావంతో కిరణ్ మార్కెట్ బాగా పెరిగింది. అదే సమయంలో కొత్త ఆఫర్లు కూడా వరుసగా వస్తున్నాయి. ఇప్పటివరకు ఒక లెక్కలో ఉన్న కిరణ్ అబ్బవరం కెరీర్, ఇకపై మరో లెక్కలో ఉండబోతుందనే చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా జరుగుతోంది. కారణం ఆయన చేతిలో ఉన్న భారీ లైనప్. ప్రస్తుతం కిరణ్ అబ్బవరం దగ్గర దాదాపు అరడజను ప్రాజెక్టులు ఉన్నట్లు సమాచారం. ఇందులో సినిమాలతో పాటు ఓ వెబ్ సిరీస్ కూడా ఉండటం విశేషమని చెప్పాలి.అయితే కిరణ్ థియేటర్లలో సందడి చేయబోయే ప్రాజెక్టుల్లో చెన్నై లవ్ స్టోరీ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. లవ్, ఎమోషన్ తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ తో కూడిన కథతో ఆ చిత్రం తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక డిజిటల్ ప్లాట్ ఫామ్ వైపు కూడా కిరణ్ అడుగులు వేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ కోసం ఆయన గువ్వలచెరువు ఘాట్ వెబ్ సిరీస్ లో నటిస్తున్నారు. డియర్ కామ్రేడ్ దర్శకుడు భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సిరీస్ నుంచి ఇటీవల విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆ ప్రాజెక్టు ద్వారా కిరణ్ కొత్త కోణంలో కనిపించబోతున్నారని టాక్. అలాగే ప్రముఖ దర్శకుడు సుకుమార్ శిష్యుడైన వీర కోగటం దర్శకత్వంలో కిరణ్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాయలసీమ నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ గా ఆ మూవీ తెరకెక్కనుంది. కిరణ్ ఇప్పటి వరకు చేసిన పాత్రలతో పోలిస్తే ఇది భిన్నంగా ఉండబోతుందని టాక్ వినిపిస్తోంది. ఇవి కాకుండా కిరణ్ అబ్బ వరం స్వయంగా దర్శకత్వం వహించే ప్రాజెక్టుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే పనులు దాదాపు పూర్తయ్యాయని సమాచారం.

# నటుడు ప్రకాశ్ రాజ్ ఇంట విషాదం.. తల్లి కన్నుమూత





విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి సువర్ణలత (86) ఇవాళ ఉదయం బెంగళూరులోని తన స్వగృహంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా వయసు రీత్యా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. తల్లి మరణవార్త తెలియగానే ప్రకాశ్ రాజ్ హుటాహుటిన బెంగళూరుకు బయలుదేరారు.తల్లితో ప్రకాశ్ రాజ్‌కు ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైంది. షూటింగ్ లతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, ఆయన తరచూ తల్లిని కలుస్తూ ఆమె బాగోగులు చూసుకునేవారు. ఇప్పుడు ఆమె దూరం కావడంతో ఆయన శోకసంద్రంలో మునిగిపోయారు. సువర్ణలత మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశ్ రాజ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం ఆమె అంత్యక్రియలు ఇవాళ సాయంత్రం బెంగళూరులో జరగనున్నాయి.

ప్రకాశ్ రాజ్ తల్లిదండ్రుల ప్రేమకథ ఒక సినిమాను తలపిస్తుంది. కర్ణాటకలోని హుబ్లీలో ఒక అనాథ శరణాలయంలో పెరిగిన సువర్ణలత, నర్సింగ్ విద్యను అభ్యసించారు. ఆ తర్వాత బెంగళూరులోని ఒక ఆసుపత్రిలో నర్సుగా చేరారు. అదే సమయంలో వ్యవసాయం ఇష్టం లేక మంగళూరు నుంచి వచ్చిన ప్రకాశ్ రాజ్ తండ్రి అనారోగ్యంతో అదే ఆసుపత్రిలో చేరారు. అక్కడ సువర్ణలతను చూసి ప్రేమలో పడి, ఆమెను వివాహం చేసుకున్నారు. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ప్రకాశ్ రాజ్, ఈరోజు పాన్ ఇండియా నటుడిగా ఎదగడం వెనుక ఆయన తల్లి ప్రోత్సాహం, త్యాగం ఎంతగానో ఉన్నాయి.

# ఆ కేజీబీవీ లో వీళ్లు చెప్పిందే వేదం..

**- ప్రిన్సిపాల్ రాణి, ఎంఈఓ రామకృష్ణ ఇష్టారాజ్యం..!- వీరి వేధింపులు తాళలేక వాచ్ ఉమెన్ ఆత్మహత్యాయత్నం..**

**- ఆమె ఆత్మహత్య యత్నానికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్..**

**ఏపీ బ్యూరో, మార్చి 24 - (రిపబ్లిక్ న్యూస్) -** తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని పెద్దమండ్యం మండల కేంద్రమైన సిద్ధవరం కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాలలో నైట్ వాచ్ ఉమెన్ గా పని చేస్తున్న జయంతి అనే మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. ఆమె ఆదివారం విషం తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన విద్యార్థినీలు తోటి ఉపాధ్యాయులకు తెలపడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు, కుటుంబ సభ్యులు వెల్లడించిన కథనం మేరకు కలిచర్ల గ్రామానికి చెందిన జయంతి అనే మహిళ స్థానిక సిద్ధవరం కేజీబీవీలో వాచ్ ఉమెన్ గా పనిచేస్తూ అంగళ్లు వద్ద చేనేత నగర్ లో కాపురముంటుంది. కేజీబీవీ లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ రాణి, ఎంఈఓ - 2 రామకృష్ణ ఇరువురి లోపాయి కారి ఒప్పందంతో నైట్ వాచ్ ఉమెన్ గా పనిచేస్తున్న జయంతిని నిరంతరం వేధింపులకు గురిచేస్తున్నారు. ఆమెను ఎలాగైనా ఉద్యోగం నుంచి తొలగించాలని కుట్రపన్ని ఆమెపై లేనిపోనివి సృష్టించి ఆమెను టార్చర్ పెడుతున్నారు. ఆమెపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉద్యోగం నుంచి తొలగించి జీతం ఇవ్వకుండా



మానసిక వేదనకు గురి చేశారు. ఆమెపై నింద మోపి తోటి ఉపాధ్యాయునీలు ఫిర్యాదు చేశారన్నట్టు ఓ వాదన సృష్టించి ఆమెను ఉద్యోగం నుంచి తొలగించారు. తోటి ఉపాధ్యాయునీలను జయంతి కుటుంబం విచారించింది. తమ ప్రమేయమేమీ లేదని అనవసరంగా ప్రిన్సిపాల్, ఎంఈఓ మాపై నింద మోపుతున్నారని ఉపాధ్యాయినీలు ఆరోపించారు. ఉద్యోగం నుంచి తొలగించమని మేము కోరలేదని ఆమె పనిచేయాలని సంతకాలు కూడా పెడతామని ఉపాధ్యాయునీలు తెలిపారు. ప్రిన్సిపాల్ రాణి, ఎంఈఓ 2 రామకృష్ణ వేధింపులు రోజు రోజుకు వేధింపులు ఎక్కువ కావడంతోనే బాధిత మహిళ జయంతికి ఈ నిర్ణయం తీసుకుందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రిన్సిపాల్ రాణి, ఎంఈఓ రామకృష్ణ మాట వినకపోతే తోటి ఉపాధ్యాయునీలపై కూడా వేధింపులకు గురి చేస్తున్నారనే వాదన కూడా ఉంది. ఈ సందర్భంగా బాధిత మహిళ జయంతి మీడియాతో మాట్లాడుతూ. తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలోనే ఉద్యోగం నుంచి తొలగించి జీతం ఇవ్వకుండా వేధిస్తున్నారని తోటి ఉపాధ్యాయునీలపై నెపం వేసేందుకు ఇద్దరు కుట్రపన్నారు. ప్రిన్సిపాల్, ఎంఈఓ ల వేధింపులు ఎక్కువయ్యాయి. ప్రిన్సిపాల్, ఎంఈఓ లు ఇద్దరూ కేజీబీవీని భ్రష్టు పట్టిస్తున్నారు. వాళ్లు ఆడింది ఆట పాడింది పాటగా జరుగుతోంది. కేజీబీవీ లో ఉన్న విద్యార్థినీలకు సరిగా భోజనం కూడా పెట్టట్లేదు. అరకొరగా భోజనం వడ్డిస్తున్నారు. జీసీడీవో కు చేతులు తడుపుతూ మేనేజ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యాశాఖ తక్షణమే స్పందించి వీరిని విచారించి వాస్తవాలను రాబట్టి వీరిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థినీల తల్లిదండ్రులు కోరుతున్నారు. తల్లితండ్రులను, అయినవాళ్లను వదులుకొని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీలకు ప్రభుత్వం అందివాల్సిన మెనూ ప్రకారం అందివ్వకుండా అరకొరగా వడ్డిస్తూ అందులోనూ మేనేజ్ చేస్తున్నారనే గుసగుసలు గుప్పుమంటున్నాయి. ఈ ఘటనపై ఫుడ్ కమిషనర్ విజయ ప్రతాప్ రెడ్డి తక్షణం స్పందించి కేజీబీవీలను సందర్శించాలని విద్యార్థినిల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రిన్సిపాల్, ఎంఈఓ లపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే పాఠశాల ముందు విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని విద్యార్థినీల తల్లిదండ్రులు హెచ్చరించారు..

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా చదరంగం జట్టు

**15 సంవత్సరాల లోపు జిల్లాస్థాయి ఓపెన్ బాల,బాలికల చెస్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ**




**నంద్యాల మార్చి 30( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల జింకా ఆడిటోరియం లో నిర్వహించిన 15 సంవత్సరాల లోపు బాల,బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టు తరుపున పాల్గొనడానికి ఎంపికయ్యారు.బాలుర విభాగంలో మొదటి స్థానం శివ కార్తికేయ,రెండవ స్థానం హర్షిత్,మూడో స్థానం రషీద్ మహమ్మద్,నాలుగవ స్థానం భువన కార్తికేయ సాధించి బహుమతులు అందుకున్నారు.బాలికల విభాగంలో మొదటి స్థానం వెంకట దీక్ష శ్రీ,రెండవ స్థానం పద్మ నాగ నిఖిల,తృతీయ స్థానం ఆశ్రిత భారతి,నాలుగవ స్థానం తపస్య సాధించి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ప్రధాన కార్యదర్శి జి.రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జూన్ నెలలో గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో ఎంపికైన జట్లు నంద్యాల జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. గెలిచినవారు భవిష్యత్తు టోర్నమెంట్ లలో మళ్లీ గెలవడానికి, విజయం సాధించని వారు తదుపరి పోటీలలో విజయం సాధించడానికి క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన అవసరమని అన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు కాకుండా వివిధ విభాగాలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ బహుమతి ప్రధానోత్సవం లో డాక్టర్ రవి కృష్ణ తో పాటు జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి,ప్రకాశం డిస్ట్రిక్ట్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండారెడ్డి,ఎన్ ఆర్ జి అకాడమీ వైస్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి ఆర్బిటర్ సుజాత, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమం మార్గదర్శి

**ప్రజల భాగస్వామ్యంతో సమాజంలో మార్పు పీ-4పై మంత్రి విశ్వాసం**

**ఉద్యమంగా మారుతున్న పీ-4 కార్యక్రమం**

**అడ్డంకులను అధిగమించి ముందుకు సాగుతున్న పీ-4 కార్యక్రమం**

**జిల్లా ఇంచార్జి మంత్రి పయ్యావుల కేశవ్**







**నంద్యాల, బ్యూరోమార్చి 30 (రిపబ్లిక్ న్యూస్):** పేదరికం లేని సమాజ నిర్మాణమే పీ-4 కార్యక్రమ ప్రధాన లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి, ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన "పీ4 వార్షికోత్సవ స్వర్ణాంధ్ర ఏ 2047" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రారంభించిన పీ4 కార్యక్రమంపై మొదట అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని పేర్కొన్నారు. ఏ మార్పు ప్రారంభించినా అడ్డంకులు సహజమని, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లు తెలిపారు. పీ-4 కార్యక్రమం ప్రారంభమై సంవత్సరం పూర్తవుతున్న ఈ సందర్భంలో, ప్రజలలో సహకారం, బాధ్యతా భావం పెరిగి, సమాజంలో సానుకూల మార్పు కనిపిస్తోందన్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాకుండా, ప్రజలే ముందుండి చేపట్టే ఉద్యమంగా మారుతోందని వివరించారు. గ్రామ స్వరాజ్య భావనను గుర్తుచేసుకుంటూ, గతంలో గ్రామాలు స్వయం సమృద్ధిగా ఉండేవని, ప్రజలు కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయం ఉండేదని చెప్పారు. ఆ సహకార భావాన్ని తిరిగి తీసుకురావడమే పీ-4 కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని వెల్లడించారు. అనంతపురంలోని ఆర్డీటి సంస్థ సేవలను ప్రస్తావిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన "ఇండియా ఫర్ ఇండియా" కార్యక్రమంలో చిన్న చిన్న విరాళాల ద్వారా కోట్ల రూపాయలు సమీకరించగలిగిన దాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. ఇది సమాజంలో ఇంకా ఉన్న మానవత్వానికి నిదర్శనమన్నారు. గత కొన్ని దశాబ్దాల్లో అభివృద్ధి జరిగినప్పటికీ, ప్రభుత్వాలపై ప్రజల్లో నమ్మకం తగ్గిందని, పీ-4 కార్యక్రమం ద్వారా కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలబడే వాతావరణం ఏర్పడుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. సహాయం చేయాలనుకునే వారు, అవసరం ఉన్నవారు ఒకే వేదికపై కలిసేలా సాంకేతిక వేదికలను మరింత బలోపేతం చేయాలని సూచనలు స్వాగతించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఒక సాధారణ పథకం కాకుండా, ఒక సంస్కృతి, ఒక ఉద్యమంగా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ దీన్ని తమ సొంత కార్యక్రమంగా భావించి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమాజానికి చేసే సేవే శాశ్వతమని, మనం ఇచ్చే సహాయమే నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా౹ా4 కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల ఫలితంగా రూపుదిద్దుకుని, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతోందని తెలిపారు. సమాజంలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న సేవా మూర్తులను గుర్తించి, వారికి ప్రభుత్వ స్థాయిలో గౌరవం ఇవ్వడం ఆనందదాయకమని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యల పరిష్కారం, చెరువుల పునరుద్ధరణ వంటి పనులను ప్రాధాన్యంగా చేపడుతున్న అధికారుల కృషిని ఆయన అభినందించారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా బాలబాలికల వసతి గృహాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఉచిత అంబులెన్స్ సేవలను అందిస్తున్న దాతలను ప్రశంసిస్తూ, ప్రైవేట్ అంబులెన్స్ మాఫియా కారణంగా పేదలు ఇబ్బంది పడకుండా కట్టడి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వికలాంగులకు నెలకు సుమారు 10 ట్రై-సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్న దాతల సేవలను కొనియాడిన మంత్రి, పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న విద్యాసంస్థల పాత్రను ప్రశంసించారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, అదే స్ఫూర్తితో అధికారులు కూడా ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో ప్రారంభించిన 'జీరో పావర్టీ పీ4 కార్యక్రమం సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని తెలిపారు. ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబాలు చేయూత అందిస్తే, పేద కుటుంబాలు కూడా ఎదిగి మరికొందరికి ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. గత సంవత్సరం మార్చి 30న ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఏడాది పూర్తైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయం పొందే వారిని 'బంగారు కుటుంబాలు', సహాయం అందించే వారిని 'మార్గదర్శకులు'గా పిలుస్తున్నామని తెలిపారు. జిల్లాలో 50,038 బంగారు కుటుంబాలను గుర్తించి, వాటిలో 49,865 కుటుంబాలను ఇప్పటికే 4,805 మంది మార్గదర్శకులతో అనుసంధానం చేశామని వెల్లడించారు. ఉపాధి, వైద్య సహాయం, విద్య, చిన్న వ్యాపారాలు వంటి అవసరాలకు మార్గదర్శకులు తోడ్పాటు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా మరియు నియోజకవర్గ స్థాయిలో విజన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాల కోసం రూ.80 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయం, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో బంగారు కుటుంబాలకు సహాయం అందుతోందని తెలిపారు. కలెక్టర్‌గా తాను 44 చెంచు కుటుంబాలను దత్తత తీసుకుని, వారికి గ్యాస్ కనెక్షన్లు, గృహావసరాలు, ఆర్ఓ ప్లాంట్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి పెద్ద మార్పును తీసుకురాగలదని, మార్గదర్శకులు అందిస్తున్న సేవలు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రులు మరియు జిల్లా కలెక్టర్ సమక్షంలో, సమాజ సేవలో విశేషంగా కృషి చేసిన మార్గదర్శకులకు ప్రశంసాపత్రాలు అందజేసి, వారి సేవలను కొనియాడారు. అగ్రి గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన రంగారెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి గ్రామాల్లో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి, పేదలకు స్వచ్ఛమైన తాగునీరు అందించినందుకు ప్రశంసాపత్రం అందజేశారు. టేకూరు నాగేశ్వరరావు 'బంగారు కుటుంబం' కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించినందుకు సన్మానం చేశారు. గోపిరెడ్డి ప్రతాప్ రెడ్డికి వివిధ సంస్థలకు సహకరించి, బంగారు కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడినందుకు ప్రశంసాపత్రం అందించారు. మాయలూరు రవీంద్రనాథ్ రెడ్డికి కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలకు విశేషంగా సహకరించినందుకు గాను సత్కరించారు. సయ్యద్ జాకీవుల్లా బాషాకు మెడికల్ క్యాంపుల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించినందుకు ప్రశంసాపత్రం అందజేశారు. బిఫోర్ కమిటీ సభ్యుడు మార్గదర్శి పి ఏ వి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్‌కు కమ్యూనిటీ అభివృద్ధికి, అవసరమైన వారికి సహాయం అందించినందుకు గాను సన్మానం చేశారు. ఈ సందర్భంగా సేవ చేసిన ప్రతి ఒక్కరూ సన్మానానికి అర్హులేనని మంత్రులు, కలెక్టర్ పేర్కొంటూ, సమాజ సేవలో ముందుండే వారికి అభినందనలు తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com